# దానిమ్మ ఆకుల్లో ఇంత శక్తి ఉందా..

దానిమ్మ పండు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదన్న విషయం తెలిసిందే. కానీ పండు మాత్రమే కాదు, దాని ఆకులు కూడా వివిధ ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. ఇది మీకు ఆశ్చర్యం కలిగించవచ్చు కానీ ఇది నిజం.ఆయుర్వేదంలో దానిమ్మ ఆకులను వివిధ రకాల వ్యాధులను నయం చేయడానికి ఉపయోగిస్తారు. తరచుగా వచ్చే కాలానుగుణ దగ్గు. జలుబు నుండి ఉపశమనం పొందడానికి ఈ పండు యొక్క ఆకుల కషాయాన్ని తయారు చేసి రోజుకు రెండుసార్లు త్రాగాలి. ఇవే కాకుండా వివిధ రకాల చిన్న ఆరోగ్య సమస్యలకు దానిమ్మ ఆకులు చక్కగా ఉపయోగపడతాయి.. ఆయుర్వేదంలో దానిమ్మ ఆకులను కుష్టు వ్యాధి, చర్మ వ్యాధులను నయం చేయడానికి ఉపయోగిస్తారు. ఈ ఆకులు నిద్రలేమికి బెస్ట్ రెమిడీ అని చెబుతారు. ఒక పాత్రలో మూడు వంతుల నీరు తీసుకోండి. దానిమ్మ ఆకులను పేస్ట్‌లా చేసి అందులో నీళ్లలో వేసి.. వాటర్ సగానికి తగ్గే వరకు బాగా మరిగించాలి. రోజూ రాత్రి పడుకునే ముందు ఈ నీటిని ఫిల్టర్ చేసి తాగాలి. ఇది మీకు నిద్రలేమి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. రాత్రి బాగా నిద్రపోవడానికి సహాయపడుతుంది. మీరు దురద, తామర వంటి చర్మ సంబంధిత వ్యాధులతో బాధపడుతుంటే దానిమ్మ ఆకులను పేస్ట్ చేసి రాసుకుంటే నయమవుతుంది. అంతేకాదు శరీరంలోని పుండ్లు, గాయాలకు దీన్ని రాస్తే త్వరగా తగ్గుతుంది. చెవి ఇన్ఫెక్షన్లు, నొప్పితో బాధపడేవారు దానిమ్మ ఆకులను చూర్ణం చేసి దాని రసాన్ని తీసి, నువ్వులు లేదా ఆవనూనెతో కలిపి ఈ మిశ్రమాన్ని రెండు చెవుల్లో వేయాలి. ఇలా చేస్తే చెవి నొప్పి, ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. ఎవరికైనా నోటి దుర్వాసన, చిగుళ్ల సమస్యలు, నోటిపూత ఉంటే దానిమ్మ ఆకుల రసాన్ని నీటిలో కలిపి ఆ నీటితో పుక్కిలించాలి. ఇలా చేయడం వల్ల నోటికి సంబంధించిన సమస్యలు తొలగిపోతాయి. అలాగే ముఖంపై మొటిమలు



తగ్గాలంటే దానిమ్మ ఆకులను పేస్ట్ లా చేసి మొటిమల మీద రాస్తే ముఖం మచ్చలు లేకుండా తయారవుతుంది. మీరు తరచుగా అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్, విరేచనాలు వంటి సమస్యలతో బాధపడుతుంటే, రోజూ రెండు టీస్పూన్ల దానిమ్మ ఆకుల రసం తీసుకోండి లేదా ఈ ఆకులను జీలకర్ర, మిరియాలతో మెత్తగా చేసి పెరుగుతో తాగాలి.

# మకరంద పండ్లు రోజూ తింటే ఆరోగ్యం



పీచ్ పండ్లు ఎక్కువగా వాయవ్య చైనాలో పండిస్తారు. ఇవి స్టోన్ ఫ్రూట్ జాతికి చెందినవిగా చెబుతారు. చెర్రీస్, ఆప్రికాట్స్, ప్లమ్స్, నెక్టారిన్స్ వంటి పండ్లను పోలినట్టుగా ఈ పండు మధ్యలో ఒక గింజ ఉంటుంది. మకరంద పండ్లలో ప్రధానంగా రెండు రకాలున్నాయి. ఫ్రీస్టోన్, క్లింగ్‌స్టోన్. పీచ్ పండ్లలోపలి పదార్థం తెలుపు, పసుపు, ఆరెంజ్ కలర్స్‌లో ఉంటుంది. పీచు పండులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మలబద్ధకం నివారించడానికి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. చర్మ సంరక్షణ: పీచ్ పండులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని మృదువుగా చేయడానికి సహాయపడతాయి. పీచ్ పండు ఇది గుండ్రంగా లేదా గుండ్రంగా ఉండి, మెత్తటి వికసించే చర్మంతో ఉంటుంది. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఎ, పొటాషియం, ఫైబర్ వంటి అనేక ముఖ్యమైన పోషకాలను కలిగి ఉంటుంది. ఇది శరీరానికి అవసరమైన యాంటీ ఆక్సిడెంట్లను కూడా అందిస్తుంది. దీని తీసుకోవడం వల్ల శరీరానికి ఎంతో మేలు కలుగుతుంది. పీచు పండులో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడానికి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా వయసుతో వచ్చే చర్మ సమస్యలను నివారించడంలో ఇవి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. పీచు పండులో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కళ్ళ ఆరోగ్యాన్ని కాపాడడానికి దృష్టిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. పీచు పండులో కేలరీలు తక్కువగా ఉంటాయి ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పీచు పండులో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది ప్రతిరోధక శక్తిని పెంచి, వ్యాధుల నుంచి రక్షించడానికి సహాయపడుతుంది. పీచ్ పండును రకరకాల రుచికరమైన వంటకాలలో ఉపయోగించవచ్చు. పీచ్ పండును కడిగి, కోసి, నేరుగా తినడం అత్యంత సులభమైన, రుచికరమైన మార్గం.

# చీప్‌గా చూడకండి.. డైలీ తిన్నారంటే డబుల్ ఎనర్జీ..



ఖర్జూరంలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.. అందుకే ప్రతిరోజూ ఖర్జూరం తినాలని వైద్యులు సూచిస్తుంటారు.. ఖర్జూరాలు ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి.. ఖర్జూరంలో ఐరన్, మినరల్స్, కాల్షియం, అమినో యాసిడ్స్, ఫాస్పరస్, విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. ఖర్జూరం తినడం వల్ల శరీరానికి ఆరోగ్యకరమైన కేలరీలు అందుతాయి. వాస్తవానికి ఆరోగ్యకరమైన ఆహారంలో సాధారణంగా తీపి పదార్థాలు ఉండవు.. కానీ ఖర్జూరం సహజమైన చక్కెర మన ఆరోగ్యానికి మేలు చేసే పండు.. అంతేకాకుండా, శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఇందులో ఉన్నాయి. ఉదయాన్నే ఆహారంలో తినడం.. లేదా పాలలో ఖర్జూరాలను కలిపి తాగడం వల్ల శరీరానికి అందే పోషకాలు డబుల్ అవుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. డైలీ ఖర్జూరం ఎందుకు తినాలి..? తినడం వల్ల కలిగే ఐదు కీలక ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకోండి.. ఎముకలను బలోపేతం చేయడంలో ప్రభావవంతంగా ఉంటుంది: ఖర్జూరంలో ఉండే లవణాలు, పోషకాలు ఎముకలను దృఢంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇందులో ఉండే క్యాల్షియం, సెలీనియం, మాంగనీస్, కాపర్ ఎముకల ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తాయి. అంటే ఖర్జూరం తింటే శరీరం దృఢంగా తయారవుతుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాపడతాయి: ఖర్జూరం తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులో గ్లూకోజ్, ఫ్రక్టోజ్ పుష్కలంగా ఉంటాయి. కావున దీనిని తినడం వల్ల మీ శరీరం రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ముఖ్యంగా మారుతున్న వాతావరణంలో మీరు ఇన్ఫెక్షన్ ప్రమాదాల నుంచి బయటపడవచ్చు.. చర్మానికి మేలు చేస్తుంది: ఖర్జూరం చర్మానికి కూడా చాలా మేలు చేస్తుంది. ఖర్జూరం తినడం వల్ల ఫేస్ గ్లోతోపాటు.. చర్మం కాంతివంతంగా మెరుస్తుంది.. సహజంగా మెరిసే చర్మాన్ని పొందాలనుకునే వారు ఖర్జూరాన్ని క్రమం తప్పకుండా తినాలి. బరువు పెరగడంలో ప్రభావవంతంగా ఉంటుంది: మీరు తక్కువ బరువుతో ఉన్నట్లయితే, ఖర్జూరం తీసుకోవడం వల్ల మీకు మేలు జరుగుతుంది. ఇది సహజ చక్కెర, విటమిన్లు.. బరువును పెంచడంలో సహాయపడే అనేక ముఖ్యమైన ప్రోటీన్లను కలిగి ఉంటుంది. మీరు చాలా సన్నగా ఉంటే, రోజూ నాలుగైదు ఖర్జూరాలు తినడం ప్రారంభించండి. కొంత కాలంలోనే బరువు పెరగడంతోపాటు.. మీకు ఫలితం కనిపిస్తుంది.

# డయాబెటిస్‌ను తరిమేసే అద్భుత గింజలివి..



నేటి జీవనశైలి కారణంగా వయసుతో సంబంధం లేకుండా పుట్టిన పసికందు నుంచి పండు ముసలి వరకు అందరికీ డయాబెటిస్, హార్ట్‌ఎటాక్ వంటి ఖరీదైన రోగాలు వస్తున్నాయి.ముఖ్యంగా డయాబెటిస్ సైలెంట్ కిల్లర్. ఒక్కసారి ఒంట్లోకి వచ్చిందంటే జీవితకాలం తిష్ట వేస్తుంది. అయితే 'మైల్డ్ షుగర్' అనీ, 'లైట్ షుగర్' అనీ తేడాలతో చాలా మంది దీనిని నిర్లక్ష్యం చేస్తుంటారు. అసలు అలాంటివేమీ ఉండవని నిపుణులు అంటున్నారు. ఎవరైనా సరే, రక్తంలో గ్లూకోజు పరగడుపున 125 దాటినా, తిన్న తర్వాత 2 గంటలకు 200 దాటినా వారికి మధుమేహం వచ్చినట్టేనని గుర్తించాలి. ఒక్కసారి అలా కనబడినా సరే, మందులు మొదలు పెట్టాల్సిందే. దాన్ని ఆహారంతో తగ్గించేస్తామనీ, వ్యాయామ నియమాలతో దారిలోకి తెచ్చేస్తామనీ.. తప్పించుకుని తిరగటానికి వీల్లేదట. అలాగే తప్పనిసరిగా ఆహార అలవాట్లలో కూడా కొన్ని మార్పులు చేర్చుకోవాలి. వ్యాయామం నుంచి ఆరోగ్యకరమైన ఆహారం వరకు ప్రతిదానిలో కఠినమైన నియంత్రణ అవసరం. దానితో పాటు, కాకరకాయ రసం తాగడం, నేరేడు గింజలు తినడం వంటి అనేక రకాల ఇంటి చిట్కాలు కూడా కొందరు అనుసరిస్తుంటారు. వీటి మాదిరిగానే ఖర్జూర గింజలు కూడా మధుమేహ వ్యాధిగ్రస్తులకు బలేగా పనిచేస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఈ విత్తనాలు ఎంతో మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు. అయితే, డయాబెటిస్ ఉన్నట్లు నిర్ధారణ అయితే ఖర్జూరాలు అస్సలు తినకూడదు. ఎందుకంటే ఇందులో చక్కెర ఎక్కువగా ఉంటుంది. కానీ ఖర్జూరం లోపల ఉండే గింజలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఖర్జూరం విత్తనాలు కొన్ని ముఖ్యమైన పదార్థాలను కలిగి ఉంటాయి. ఇవి రక్తంలో ఉన్న గ్లూకోజ్‌ను శక్తిగా మార్చడంలో సహాయపడతాయి. అంతేకాకుండా, ఖర్జూరంలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణ రుగ్మతల చికిత్సలో కూడా సహాయపడుతుంది. ఈ విత్తనాలు మంచి జీవక్రియను నిర్వహించడానికి కూడా మేలు చేస్తాయి. ఖర్జూరంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను బ్యాలెన్స్ చేయడంలో సహాయపడతాయి.

పీచ్ పండ్లు ఎక్కువగా వాయవ్య చైనాలో పండిస్తారు. ఇవి స్టోన్ ఫ్రూట్ జాతికి చెందినవిగా చెబుతారు. చెర్రీస్, ఆప్రికాట్స్, ప్లమ్స్, నెక్టారిన్స్ వంటి పండ్లను పోలినట్టుగా ఈ పండు మధ్యలో ఒక గింజ ఉంటుంది. మకరంద పండ్లలో ప్రధానంగా రెండు రకాలున్నాయి. ఫ్రీస్టోన్, క్లింగ్‌స్టోన్. పీచ్ పండ్లలోపలి పదార్థం తెలుపు, పసుపు, ఆరెంజ్ కలర్స్‌లో ఉంటుంది. పీచు పండులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మలబద్ధకం నివారించడానికి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. చర్మ సంరక్షణ: పీచ్ పండులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని మృదువుగా చేయడానికి సహాయపడతాయి. పీచ్ పండు ఇది గుండ్రంగా లేదా గుండ్రంగా ఉండి, మెత్తటి వికసించే చర్మంతో ఉంటుంది. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఎ, పొటాషియం, ఫైబర్ వంటి అనేక ముఖ్యమైన పోషకాలను కలిగి ఉంటుంది. ఇది శరీరానికి అవసరమైన యాంటీ ఆక్సిడెంట్లను కూడా అందిస్తుంది. దీని తీసుకోవడం వల్ల శరీరానికి ఎంతో మేలు కలుగుతుంది. పీచు పండులో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడానికి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా వయసుతో వచ్చే చర్మ సమస్యలను నివారించడంలో ఇవి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. పీచు పండులో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కళ్ళ ఆరోగ్యాన్ని కాపాడడానికి దృష్టిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. పీచు పండులో కేలరీలు తక్కువగా ఉంటాయి ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పీచు పండులో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది ప్రతిరోధక శక్తిని పెంచి, వ్యాధుల నుంచి రక్షించడానికి సహాయపడుతుంది. పీచ్ పండును రకరకాల రుచికరమైన వంటకాలలో ఉపయోగించవచ్చు. పీచ్ పండును కడిగి, కోసి, నేరుగా తినడం అత్యంత సులభమైన, రుచికరమైన మార్గం.

మకరంద పండ్లు రోజూ తింటే ఆరోగ్యం



Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110